గందరగోళ ంగా కొనుగోలు కేంద్రాల కేటాయింపు

- ఉన్న వారిని తీసేసి ఎమ్మెల్యే చెప్పిన వారికి అప్పగింత !
- ఏం చేయాలో తోచక తలలు పట్టుకుంటున్న అధికారులు

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 6 : మంచిర్యాల జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో కొనుగోలు కేంద్రాల కేటాయింపు గందరగోళంగా మారింది. కొనుగోలు కేంద్రాల సంఖ్య రోజుకో తీరుగా మారుతున్నది. జిల్లాలో డీఆర్‌డీఏ, పీఏసీఎస్ ఏజెన్సీల ద్వారా 235 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరిస్తామని అదనపు కలెక్టర్ మొదట ప్రకటించారు. తర్వాత సివిల్ సప్లయ్ కమిషనర్‌కు ఇచ్చిన నివేదికలో రెండు ఏజెన్సీల పరిధిలో 262 కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామన్నారు. బెల్లంపల్లి, చెన్నూర్, ఖానాపూర్(జన్నారం మండలం) నియోజక వర్గాల శాసన సభ్యులు తప్పకుండా డీసీఎంఎస్ ఏజెన్సీ ఉండాలని పట్టుబట్టడంతో ప్రస్తుతం డీఆర్‌డీఏ, పీఏసీఎస్‌లకు తోడుగా డీసీఎంఎస్ ఏజెన్సీని జతచేసి ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల సంఖ్యను 275కి పెంచారు. ఇదే ఫైనలా అంటే దానిలోనూ స్పష్టత కనిపించడం లేదు. మళ్లీ మరుతుందో! ఏమో! చూడాలి మరి...

ఉన్న వారిని తీసి ఎమ్మెల్యేలు చెప్పిన వారికే అప్పగింత...

జిల్లాలో ఎమ్మెల్యేనేమో ఉన్న వాటిలో సెంటర్ ఇన్‌చార్జిలను మారుస్తూ వెళ్తుంటే, మరో ఎమ్మెల్యే మన పార్టీ వారు కాదు సెంటర్లను తీసేయాలని హుకుం జారీ చేస్తుండ్రు. ఇలా ఏ ఎమ్మెల్యేకు నచ్చినట్టు వారు ఎన్నికల కోడ్‌ను మరచి మార్పులు చేర్పులు చేస్తున్నారు. ఒక ఎమ్మెల్యే ఏకంగా ఒక రైస్‌మిల్లులో సెంటర్ ఇన్‌చార్జిలను పిలిచి ఎంపీ ఎన్నికల్లో తన కొడుకుకు సపోర్టు చేయాలని, చేయని వారికి, ఇతర పార్టీల్లో ఉంటున్న వారికి సెంటర్లు ఇవ్వబోమని తేల్చి చెప్పడమే కాకుండా సెంటర్ ఇన్‌చార్జిలను మార్చిన సంఘటన చెన్నూర్ నియోజకవర్గంలో జరిగింది. మంచిర్యాల నియోజకవర్గంలో అధికారులు డీఆర్డీఏతో పాటు పీఏసీఎస్‌కు కొన్ని కేంద్రాలు కేటాయించగా అవి ఎలా ఇస్తారంటూ సంబంధిత అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. దీంతో మంచిర్యాల నియోజకవర్గంలో పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలు ఇంత వరకు ప్రారంభానికి నోచుకోలేదు. కోడ్ ఉన్నప్పటికీ అధికారులపై ఒత్తిడి తెస్తుండడంతో ఏం చేయాలో తోచని సివిల్ సప్లయ్ కలెక్టర్, సివిల్ సప్లయ్ అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

ఫిర్యాదు చేసినా చర్యలు లేవు : అర్న సమ్మయ్య, శివ్వారం, జైపూర్

ఐదేండ్ల నుంచి జైపూర్ మండలం శివ్వారంలో డీసీఎంఎస్ ఫార్మర్ సర్వీస్ సెంటర్ నిర్వహిస్తున్నాను. అదే సమయంలో డీసీఎంఎస్ ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్(పీపీసీ)ని నిర్వహిస్తూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారు సూచించిన మిల్లులకు తరలిస్తూ రైతులకు సేవలందించిన. కానీ ఇప్పుడు రాజకీయ నాయకుల ఒత్తిళ్ల వల్ల ఎలక్షన్ కోడ్ ఉన్నప్పటికీ పీపీసీ ఇన్‌చార్జిని తొలగించి కొత్తవారికి ఇచ్చారు. ఈ విషయంపై సీఈవో తెలంగాణ, కలెక్టర్, అదనపు కలెక్టర్, సివిల్ సప్లయ్ అధికారులు, డీసీఎంఎస్ బ్రాంచ్ మేనేజర్‌కి స్పీడ్ పోస్టుద్వారా విన్నవించినాను. కలెక్టరేట్‌లో నేరుగా కూడా ఫిర్యాదు చేశా. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలి.

బెజ్జాలలో కార్డెన్‌సెర్చ్

తాండూర్: గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ కుమారస్వామి

తాండూర్, ఏప్రిల్ 6 : మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సీఆర్పీఎఫ్ పోలీసు బలగాలతో తాండూర్ సీఐ కుమారస్వామి ఆధ్వర్యంలో మాదారం ఎస్ఐ అనూష, పోలీస్ సిబ్బంది శనివారం బెజ్జాలలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. మా దారం నుంచి నర్సాపూర్ బెజ్జాల వరకు గల 36 కల్వర్టులను, బ్రిడ్జిని పరిశీలించారు.

దండేపల్లిలో..

దండేపల్లి, ఏప్రిల్ 6 : నెల్కి వెంకటాపూర్ నుంచి కుందేల్లపహాడ్, తానిమడుగు పోలింగ్ స్టేషన్ బీటీ రోడ్డు మీద ఉన్న కల్వర్టులను ఎస్ఐ స్వరూప్ రాజ్ ఆధ్వర్యంలో సీఆర్పీఎఫ్ ఎస్ఐ అభయ్‌శర్మ, సిబ్బంది తనిఖీ చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★Wanted Agents, Associates Franchise throughout Telangana for Abroad Medical College Admission. 8881116865 / 8881115253.

NT-311882-All

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.

NT-311821-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

రైతులను మోసం చేసిన కాంగ్రెస్

- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి
- కొప్పుల ఈశ్వర్, బాల్క సుమన్, నడిపెల్లి దివాకర్‌రావు
- మంచిర్యాలలో రైతు పక్షాన దీక్ష



మంచిర్యాలలో రైతు దీక్షలో మాట్లాడుతున్న కొప్పుల ఈశ్వర్

మంచిర్యాలటౌన్, ఏప్రిల్ 6: కాంగ్రెస్ నాయకులు రైతులకు మాయమాటలు చెప్పి అధికారంలోకి రాగానే వారిని మరచిపోయారని మాజీమంత్రి, పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో బీఆర్ఎస్ చేపట్టిన రైతు నిరసన దీక్షలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కేసీఆర్ ప్రభుత్వం మారిన నాలుగు నెలల్లోనే తెలంగాణలో అస్తవ్యస్త పరిపాలన సాగుతున్నదన్నారు. రైతులకు సంబంధించి ప్రభుత్వ లెక్కల ప్రకారం 20 లక్షల ఎకరాల్లో పంట పొలాలు ఎండిపోయాయని, దాదాపుగా 200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పారు. ఎక్కడ చనిపోయారో వివరాలు ఇవ్వాలని అంటూ సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేస్తున్నారని ఆరోపించారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల వివరాలు సేకరించి బీఆర్ఎస్ ఇచ్చినప్పటికీ వారి కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదన్నారు. వెంటనే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు దొంగమాటలు చెప్పి , డిసెంబర్ 9 నాడే రుణమాఫీ చేస్తామని అన్నారని, ఇప్పటి వరకు చేయలేదని, రైతుబంధు ఇవ్వలేదని, ఎకరానికి రూ. 500 బోనస్ ఇస్తామని అన్నారని, రైతులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని అన్నారు. పంట సాగు చేసినోళ్లకే రైతుబంధు అని ఒక మంత్రి అంటాడని, ఎలక్షన్ కోడ్ ఉందని ఇంకో మంత్రి అంటున్నాడని, కోడ్ రాకముందు ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీల్లో ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయలేదన్నారు. నిన్న మొన్నటి దాకా రైతుల కోసమే పని చేసిన బీఆర్ఎస్ రైతుల పక్షాన పోరాటం చేస్తున్నదన్నారు.

బీఆర్ఎస్ అంటేనే భారత రైతుల సమితి : బాల్కసుమన్

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోనే రైతుల పొట్టగొట్టే దుర్మార్గపు, ఉన్మాదపు చర్యలు చేపట్టిందని మాజీ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ అన్నారు. బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితే కాదని, భారత రైతుల సమితి అని కేసీఆర్ భావించి వారికి వెన్నుదన్నుగా నిలిచారన్నారు. గతంలో పార్టీ పుట్టిందే 2001లో చంద్రబాబునాయుడు కరెంట్ చార్జీలు పెంచి రైతన్నల నడ్డి విరిచే ప్రయత్నం చేస్తే దానికి నిరసనగా ఆనాడు కేసీఆర్ డిప్యూటీ స్పీకర్ పదవికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి టీఆర్ఎస్‌ను స్థాపించి 14 ఏళ్లు పోరాడి రాష్ట్రాన్ని తీసుకువచ్చారని తెలిపారు. రైతుల ఆశీర్వాదంతో 10 ఏళ్ల పాటు వారికి అండగా ఉంటూ అనేక చర్యలు తీసుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 45 వేల చెరువులలో పూడికతీతను తీసి బాగు చేశారని, ఎండకాలంలో కూడా మత్తళ్లు పడే విధంగా చేసిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. అన్ని పంటలకు మద్దతు ధరలు ఇచ్చి కొనడం జరిగిందని అన్నారు. ఉచిత కరెంట్‌ను ఇచ్చి, ఊళ్లలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు మేలు చేశారని అన్నారు. గోదావరిపై కాళేశ్వరం, కృష్ణానదిపై పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును నిర్మించారని , ఆనాడు 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిన తెలంగాణలో నేడు రైతులను పరిపుష్టం చేసి మూడున్నర కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించే స్థాయికి పెంచిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని, రైతులకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కి వారిని మోసం చేశారని అన్నారు. పంటలు ఎండిపోయి రైతులు గోస పడుతుంటే సీఎం మాత్రం క్రికెట్ మ్యాచ్‌లు చూస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రాలను తగ్గిస్తున్నారని అన్నారు. ప్రతి యాసంగిలో 60 లక్షల ఎకరాల్లో పంటలు పండే వని, ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. రైతు బంధు కోసం రూ.7400 కోట్లు కేటాయిస్తే ఆ నిధులు కాంట్రాక్టర్ల జేబుల్లోకి పంపించారని ఆరోపించారు. ఇలాంటి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : నడిపెల్లి దివాకర్‌రావు

ఎన్నికలకు ముందు ఓట్లు దండుకోవడానికి ఎన్నో వాగ్దానాలను చేసిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చాక వాటిని మరిచిపోయారని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన రెండు పిల్లర్లను మరమ్మతులు చేసి రైతాంగానికి నీరు ఇచ్చే వీలున్నా ఇవ్వలేదని, కేవలం కేసీఆర్‌ను బదనాం చేయడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. రైతులకు వ్యతిరేకంగా పని చేస్తున్న కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాలని, రైతుల కోసం అండగా నిలిచే బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో లక్షెట్టిపేట మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, మంచిర్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగయ్య, పీఏసీఎస్ చైర్మన్ సందెల వెంకటేశ్, మున్సిపల్ కౌన్సిలర్లు అంకం నరేశ్, గాదె సత్యం, బీఆర్ఎస్ నాయకులు గోగుల రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, చంద్రశేఖర్ హండే, పడాల రవీందర్, వంగ తిరుపతి, పెంట ప్రదీప్, శ్రీపతివాసు, శ్రీరాముల మల్లేశ్, నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 6 : ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం ఆసిఫాబాద్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన రైతు నిరసన దీక్షకు బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్ రావు, నియోజకవర్గ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు మేలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాడుతుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్, నీళ్లు లేవు. కన్నీళ్లే మిగిలాయని అన్నారు. నీళ్లు లేక పంటలు ఎండిపోయి రైతులు నష్టాలకు గురవుతున్నారని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల పరిహారం చెల్లించాలని, యాసంగి నుంచి ధాన్యంపై క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల వేళ రైతులకు ఇచ్చిన ప్రతి హామీలను నిలబెట్టుకోవాలని గుర్తు చేశారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామన్న బీజేపీ కూడా మాట తప్పిందని ,కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే అని అన్నారు. మాట తప్పిన కాంగ్రెస్‌కు మళ్లీ మేనిఫెస్టో పెట్టే నైతిక అర్హత లేదని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తప్పకుండా గుణపాఠం చెబుతారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా సీనియర్ నాయకురాలు మర్సుకోల సరస్వతి, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సింగిల్‌విండో చైర్మన్లు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, రైతులు, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ నిరసన దీక్షలో బీఆర్ఎస్ నాయకులు

చెన్నూర్‌లో నిరసన దీక్షలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

120 రోజుల్లో వ్యవసాయ సంక్షోభం

- మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి, ఏప్రిల్ 6 : కాంగ్రెస్ ప్రభుత్వం 120 రోజుల్లోనే వ్యవసాయాన్ని సంక్షోభంలో సృష్టించిందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దుర్గం చిన్నయ్య విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు రైతులకు మద్దతుగా బెల్లంపల్లి ఏఎంసీ ఏరియాలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన రైతు నిరసన దీక్షలో ఆయన మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకూ రూ. 2500 ఇస్తానని మహిళలను కూడా మోసం చేసిందని తెలిపారు. డిగ్రీ చదివే ప్రతి విద్యార్థినికీ ఎలక్ట్రికల్ స్కూటీ ఇస్తానని ఆ ఊసే మరిచిందని ఆరోపించారు. కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేక విధానాలపై కేసీఆర్ నాయకత్వంలో రాజీలేకుండా పోరాడుతామని, రైతులకు అండగా నిలుస్తామని తెలిపారు.

ఒక్క రాత్రి అయినా బెల్లంపల్లిలో నిద్రించవా..

అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎల్లప్పుడూ బెల్లంపల్లిలో ప్రజలకు అందుబాటులో ఉంటానని బాండ్ పేపర్ మీద రాసి మరి గద్దెనెక్కిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ గెలిచిన తర్వాత ఏ ఒక్కరోజైనా బెల్లంపల్లిలో నిద్రించవా అని ప్రశ్నించారు?. ఎమ్మెల్యే స్థానికంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరోజైనా ప్రజల సమస్యలు వినడానికి అందుబాటులోనికి వచ్చారా అని ప్రశ్నించారు?. కాకా వెంకటస్వామి సింగరేణిలో లక్ష మందికి ఉద్యోగాలు ఇప్పించారని వంశీ చెప్పడం సింగరేణి కార్మికులు ముక్కున వేలు వేసుకుంటున్నారని విమర్శించారు. మొత్తం సింగరేణిలోనే లక్ష 16 వేల మంది కార్మికులు ఉండేవారని పేర్కొన్నారు. మోస పూరిత హామీలు ఇచ్చే వారికి గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ, నియోజకవర్గంలోని జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

మొద్దు ప్రభుత్వాన్ని నిద్రలేపడానికే రైతు దీక్షలు

చెన్నూర్, ఏప్రిల్ 6: మొద్దు ప్రభుత్వాన్ని నిద్రలేపడానికే రాష్ట్ర వ్యాప్తంగా రైతు దీక్షలు చేపట్టడం జరిగిందని బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. చెన్నూర్‌లోని పాత ఎమ్మార్వో కార్యాలయం దగ్గర శనివారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో కలిసి రైతు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదని తెలిపారు. వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 200మంది రైతుల చనిపోతే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లెక్కలు అడుగుతున్నారని, ఇప్పటి వరకు చనిపోయిన ఒక్క రైతు కుటుంబాన్ని ఏ మంత్రి కూడా పరామర్శించలేదని ఆరోపించారు. రైతులకు కాంగ్రెస్ పాలనలో కన్నీళ్లే మిగిలాయని ఆరోపించారు. 9 సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఏనాడు పంటలు ఎండలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తప్పకుండా నిలదీస్తారని, రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాడుతుందన్నారు.

తెలంగాణలో రైతుల పరిస్థితి దుర్భరంగా మారింది: మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

తెలంగాణ రాష్ట్రంలో రైతుల పరిస్థితి చాలా దుర్భరంగా తయారైందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రైతు ఆత్మహత్యల రాష్ట్రంగా తయారైందన్నారు. చంద్రబాబు పాలనలో రైతుల పరిస్థితి ఎట్టుండెనో అతని శిష్యుడు రేవంత్‌రెడ్డి పాలనలో అదే పరిస్థితి కొనసాగుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో నాలుగు నెలల్లో రూ.20లక్షల ఎకరాల్లో పంట పొలాలు ఎండి పోయాయని తెలిపారు. రైతుల కోసం కేసీఆర్ పొలం బాట పడుతుంటే, రేవంత్‌రెడ్డి క్రికెట్ చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో రైతులకు సాగు నీరు, ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ, పంట పెట్టుబడి పథకాలతో వ్యవసాయం సుభిక్షంగా కొనసాగిందన్నారు. రేవంత్‌రెడ్డి అవగాహన లోపంతో అనాలోచితమైన నిర్ణయాలతో రైతులను ఆగం చేశారని ఆరోపించారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పాత వారిని తొలగించి కాంగ్రెస్ పార్టీ వారికి అప్పగిస్తున్నారని త్వరలోనే వారి వివరాలను బయట పెడుతామని తెలిపారు. నిరసన దీక్ష చేసేందుకు తమకు అనుమతి ఉన్నప్పటికీ పోలీసులు తమ దీక్ష శిబిరాన్ని తొలగించి, దీక్షను భగ్నం చేయాలని చూశారని ఆరోపించారు. చెన్నూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వివేక్ అరాచకాలు ఎక్కువయ్యాయని ఆరోపించారు. సోషల్ మీడియాలో ప్రశ్నించినందుకు బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు పెడుతూ, బైండోవర్లు చేస్తున్నారని ఆరోపించారు. అకారణంగా కార్యకర్తలను వేధిస్తున్న అధికారులపై న్యాయవ్యవస్థను, మానవ హక్కుల కమిషన్‌ను, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. తన హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు ఆగిపోయాయని తెలిపారు. వివేక్ చెన్నూర్ అభివృద్ధిని మరిచి ఈ నాలుగు నెలలు ఢిల్లీ మట్టా తిరిగి రేవంత్‌రెడ్డికి వందల కోట్లు చెల్లించి తన కొడుకుకు ఎంపీ టికెట్ తెచ్చుకున్నాడని ఆరోపించారు. రాజకీయాలే పరమావధిగా భావించే కాంగ్రెస్ నాయకులకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పి, బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజారమేశ్, చెన్నూర్ ఎంపీపీ మంత్రి బాపు, కోటపల్లి వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ మాజీ వైర్మన్ దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ భీమారం మండలాధ్యక్షుడు రాజ్‌కుమార్, టీబీజీఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, గాండ్ల సమ్మయ్య, కోటపల్లి సింగిల్ విండో చైర్మన్ సాంబగౌడ్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు మహేశ్, రమేశ్, అనిల్, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, లక్ష్మణ్, సురేశ్‌రెడ్డి, చకినారపు రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ తాగునీరందిస్తాం

దండేపల్లి, ఏప్రిల్ 6: వేసవి దృష్ట్యా ప్రజలందరికీ తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామని తాగునీటి సరఫరా జిల్లా నోడల్ అధికారి, అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బీ రాహుల్ అన్నారు. దండేపల్లి మండలం తానిమడుగు, బెహ్రూన్ గూడలో పర్యటించారు. తాగునీటి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దండేపల్లి పీహెచ్‌సీని సందర్శించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీడీవో ప్రసాద్, ఎంపీవో శ్రీనివాస్, మండల వైద్యాధికారి సతీశ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శిరీష, తదితరులున్నారు.

గ్రంథాలయ ఆవరణను శుభ్రం చేస్తాం..

బెల్లంపల్లి, ఏప్రిల్ 6 : బెల్లంపల్లి శాఖ కాళోజీ గ్రంథాలయ ఆవరణను శుభ్రం చేయిస్తామని మున్సిపల్ శానిటేషన్ అధికారులు తెలిపారు. 'గ్రంథాలయంలో పోటీ పరీక్షల అభ్యర్థుల శ్రమదానం' శీర్షికన ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. శనివారం గ్రంథాలయానికి వచ్చి గ్రంథాలయాధికారి ఉప్పు గోపీతో వారు మాట్లాడారు. సోమవారం నుంచి యుద్ధ ప్రాతిపదికన జేసీబీతో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగిస్తామని చెప్పారు. దీంతో పోటీ పరీక్షల అభ్యర్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వడదెబ్బతో వృద్ధుడి మృతి

రెబ్బెన, ఏప్రిల్ 6: తుంగెడ గ్రామ పంచాయతీ ఎస్సీకాలనీకి చెందిన దూడ కిష్టయ్య (78) శనివారం వడదెబ్బతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారి కథనం ప్రకారం.. శనివారం మధ్యాహ్నం సమయంలో కిష్టయ్య తమ ఇంటికి దగ్గరలో ఉన్న కిరాణా దుకాణానికి వెళ్లి తిరిగి వస్తుండగా, వడదెబ్బ తగిలి అస్వస్థతకు గురై పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకురాగా అతడు అప్పటికే మృతి చెందాడు.

గ్రంథాలయంలో వసతులు కల్పించాలి

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 6: గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమయ్యే పుస్తకాలు, పత్రికలు, స్టడీ మెటీరియల్, తాగునీరు, విద్యుత్, తదితర సౌకర్యాలు కల్పించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారీ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా గ్రంథాలయంలో ఇన్వర్టర్ సమకూర్చాలని, తాగునీటితో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లతో పాటు పాఠకులకు అవసరమైన పుస్తకాలు, పత్రికలను ఉంచాలని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్డీవో సురేందర్, గ్రంథాలయ అధికారులు పాల్గొన్నారు.

నిరసన దీక్షకు తరలిన నాయకులు



గోలేటి నుంచి నిరసన దీక్షకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

రెబ్బెన, ఏప్రిల్ 6 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆధ్వర్యంలో చేపట్టిన రైతు నిరసన దీక్షకు రెబ్బెన మండలం నుంచి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లారు. వెళ్లిన వారిలో జడ్పీటీసీ వేముర్ల సంతోశ్, పీఏసీఎస్ చైర్మన్ సంజీవ్‌కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రంగు మహేశ్‌గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ వనజ, మాజీ వైస్ చైర్మన్ శంకరమ్మ, ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ అజ్మీర బాబురావు, నాయకులు ఉన్నారు.

ఉత్సాహంగా ఫేర్‌వెల్ డే

నృత్యం చేస్తున్న విద్యార్థులు

జన్నారం, ఏప్రిల్ 6 : మండల కేంద్రంలో రాఘవేంద్ర లిటి